# బ్రసీలియా లో భారత్ మరియు బ్రజిల్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు మరియు మొదటి కాన్సులర్ చర్చలు (జులై 20-21, 2015)

జులై 23, 2015

జులై 20 న బ్రజిల్ అండర్ సెక్రెటరీ జనరల్ పోలిటికల్ II HE Mr. జోస్ అల్ఫ్రెడో గ్రకా లిమా మరియు వారి భారత సహచరుడు, సెక్రెటరీ జనరల్ అమెరికాస్ మరియు కాన్సులర్, పాసుపోర్ట్ మరియు వీసా, HE Mr. ఆర్. స్వామినాథన్, ల మధ్య బ్రసీలియా లో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఇరు పక్షాలు ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు బహుపాక్షిక అంశాలతో కూడిన ఇరువురి బంధాన్ని చర్చించాయి. ఉఫా లో ఈ మధ్య ముగిసిన BRICS సదస్సు లో రాష్ట్రపతి దిల్మ రౌస్సెఫ్ఫ్ మరియు ప్రధాన మంత్రి మోది ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక సహకారము పై ఇచ్చిన ఆదేశాలను త్వరితముగా అమలు చేయాలని గమనించారు. సహకారములో ముఖ్యమైన అంశాలు వ్యాపారం, వాణిజ్యం, వ్యవసాయం, పర్యావరణం, అణుశక్తి శాంతియుత ఉపయోగం, అంతరిక్షం, రక్షణ, సంప్రదాయిక వైద్యవిధానం, విద్య, సంస్కృతి మరియు సైబర్ భద్రత. G-4 లో UN భద్రత మండలి సంస్కరణల పై తమ కృషిని సమన్వయం చేయాలని, వాతావరణ మార్పు ను గురించి BASIC లో కలిసి పనిచేయాలని మరియు IBSA ను పునరుద్ధరించాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

HE Mr. ఆర్. స్వామినాథన్ బ్రజిల్ విదేశాంగ మంత్రి HE Mr. మౌరో వీర ను 20 జులై న కలిసి భారత విదేశాంగ మంత్రి HE Mrs. సుష్మా స్వరాజ్ ఆహ్వానం మేరకు తదుపరి జాయింట్ కమిషన్ సమావేశమునకు భారత్ సందర్శించవలసిందిగా కోరారు. బ్రజిల్ విదేశాంగ మంత్రి ఈ ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించారు. బ్రజిల్ రక్షణ మరియు వ్యవసాయ మంత్రులు కూడా త్వరలో భారత్ పర్యటించనున్నారు.

21 జులై న HE Mr. ఆర్. స్వామినాథన్ అండర్ సెక్రెటరీ ఫర్ బ్రజిలియన్ కమ్యూనిటీ ఓవర్సీస్, HE అంబాసిడర్ కార్లోస్ అల్బేర్తో సీమస్ మగల్హైస్ తో ప్రయోజనాత్మక కాన్సులర్ చర్చలు

గావించారు.  ఎక్స్ట్రడిషన్ ట్రీటీ కి సంభందించిన ఆమోద పత్రాలను ఈ సమావేశములో ఇరు పక్షాలు మార్చుకొన్నారు.

న్యూ ఢిల్లీ

జులై 23, 2015